పార్టీలకు ఆతీతంగా సంక్షేమ పథకాలు

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మరికల్/ధన్వాడ, ఏప్రిల్ 23 : తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు ఆతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేస్తామని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అప్పంపల్లి గ్రామంలో జైభీమ్, జైబాపు కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గాం టూరిస్టులపై టెర్రరిస్టులు దాడి చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దాడిని ఖండించారు. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో సాదా బైనామాలు 981 పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కరానికి భూభారతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జూన్ 2 నుంచి 15 వ తేదీ వరకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, సూర్య మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వినితమ్మ, నారాయణరెడ్డి, హరీశ్‌కుమార్, రామకృష్ణరెడ్డి, దామోదర్‌రెడ్డి, పాండురెడ్డి, తాసిల్దార్ సింధుజా, ఇన్‌చార్జి ఎంపీడీవో సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఆర్ఐ కాలప్ప ఉన్నారు.

రూ.17కోట్లతో అంతర్జాతీయ స్థాయి లైబ్రరీ

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్/పాలమూరు, ఏప్రిల్ 23 : జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో రూ.17 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో ఆధునిక వసతులు, సౌకర్యాలతో అధునాతన విజ్ఞాన కేంద్రం (గ్రంథాలయం) ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రజలంతా గర్వపడేలా విద్యార్థులు, యువత, బోధన, బోధనేతర సిబ్బంది తోపాటు ప్రజలందరికీ విజ్ఞానాన్ని అందించే అధునాతన విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టీకే.శ్రీదేవి ప్రత్యేకంగా జీవో జారీ చేశారని తెలిపారు. ఈ లైబ్రరీకి మొత్తం రూ.17కోట్లు కేటాయించగా ముందుగా రూ.10కోట్లు మంజూరు చేశారని తెలిపారు. త్వరలోనే పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. అదేవిధంగా రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని ఎమ్మెల్యే యెన్నం అన్నారు. బుధవారం జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన హోంగార్డు సత్యంగౌడ్, పుష్పలత దంపతుల కుమార్తె తోకల హాన్సిక కూచిపూడి నృత్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్సికను శాలువా కప్పి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరా జ్ఞానేంద్ర, మనోహర్, శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ సెల్ మండల చైర్మన్ రాజు గౌడ్, దేవేందర్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీబీ వైస్‌చైర్మన్ వెంకటయ్య, కార్యదర్శి భాస్కర్, డైరెక్టర్లు అచ్చెన్న, రామకృష్ణ, శంకర్‌నాయక్, సయ్యద్, కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గీతా దేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావనిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతినందన్‌రెడ్డి, కోట్ల శివకుమార్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు రూ.5లక్షలు మంజూరు

ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 23 : మండలంలోని తాటికొండ గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి రూ.5లక్షల ప్రొసిడింగ్‌ను అందజేశారు. బుధవారం మండలంలోని పాతమొల్గరలో మిషన్ భగీరథ పైప్‌లైన్ సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే రూ.5లక్షల ప్రొసిడింగ్‌ను అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడ తాగునీటికి ఇబ్బంది కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, డీఈ శ్రీనివాస్‌గౌడ్, ఏఈ చంద్రకాంత్, నాయకుడు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు నర్సింహులు, రవీందర్‌రెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 23: మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల (పురుషుల) డిగ్రీ కళాశాలల్లో (పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర, నాగర్‌కర్నూల్, నారాయణపేట) ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ అనుబంధంగా షాద్‌నగర్‌లో నడుపబడుతున్న ఈ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఆంగ్ల మాధ్యమంలో డిగ్రీ ప్రవేశానికి ఇంటర్ పూర్తి చేసిన పురుష అభ్యర్థులు అర్హులు అన్నారు. ఈ కళాశాలల్లో మూడేళ్లు బీఎస్సీ (ఎంపీసీ), (ఎంపీసీఎస్) (ఎంఎస్‌సీఎస్), (ఎంఎస్‌డీఎస్), బీఎస్సీ (బీబీటీసీ), (బీజడ్సీ), బీకామ్ (సీఏ), బీఏ(హెచ్ఈపీ), (హెచ్ఈఎస్) (ఈపీహెచ్) కోర్సులు ఉన్నాయని తెలిపారు. ప్రవేశానికి ఎటువంటి పరీక్ష లేదు. ఉచిత వసతి, నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక వర్గం, ఫిజికల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ ల్యాబ్ తదితర ప్రత్యేకతలు అందుబాటులో ఉంటాయన్నారు. అడ్మిషన్ కోసం నేరుగా కళాశాలలను సంప్రదించవచ్చని లేదా నిర్దేశిత వెబ్‌సైట్ www.mjptbcwreis.telangana.gov.in లేదా www.tgrdccetcgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు దేవరకద్ర డిగ్రీ కళాశాల 9014040834, నారాయణపేట డిగ్రీ కళాశాల 9553288934, నాగర్‌కర్నూల్ డిగ్రీ కళాశాల 6300598094 లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **NARSIMULU** S/o **CHENNAIAH,** R/o H.No: 1-14, Burgula, Farooq nagar, Rangareddy, T.S.,-509202. I have changed my name as **MACHARAM NARSIMULU GOUD** S/o **CHENNAIAH GOUD.**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

రెవెన్యూ సదస్సులో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

మద్దూర్ ఏప్రిల్ 23 : రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మద్దూర్ మండల పరిధిలోని జాదవరం పుల్లిలో కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం లో ఏర్పాటు చేసిన సదస్సులో రైతు నుంచి వచ్చే సమస్యల వినతులను స్వీకరించాలని, భూ రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు సదస్సుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సిబ్బందిని అడిగారు. కాగా ఇప్పటి వరకు 26 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 14 అసైన్డ్ భూముల సమస్యలే ఉన్నాయని మిగతా వాటిలో కొన్ని విరాసత్, మరి కొన్ని పేరు మార్పిడిల సమస్యలు ఉన్నాయని సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. సాదా బైనామాలపై దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఉన్న ఖాతాలన్ని అని కలెక్టర్ అడగగా 797 ఖాతాలు ఉన్నాయానీటీ వాసుదేవరావు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బేన్‌షాలోమ్, సర్వేయర్ అశోక్, రెవెన్యూ అధికారులు కమలాకర్, ప్రకాశ్ పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాన్ని మరువలేము

- ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 23 : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాన్ని మరవలేమని ఎస్పీ జానకి అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ తన చాంబర్‌లో గుండెపోటుతో మృతి చెందిన ఏఆర్‌పీసీ 3274 వెంకటేశ్ కుటుంబానికి రూ.8లక్షల భద్రతా నిధి చెక్కును ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత జనవరి నెలలో విధులో భాగంగా ఎస్కార్ట్ విధులు నిర్వహిస్తూ ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించిన వెంకటేశ్ సేవలు పోలీసు శాఖకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. ఆయన కుటుంబానికి తీరని నష్టం కలిగించినా వారి సేవలను గుర్తిస్తూ కుటుంబానికి ఆదుకోవడంలో ఎస్పీ దృష్టి సారించి చెక్కును అధికారికంగా అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఎల్లపుడూ మద్దతుగా నిలబడడం మా బాధ్యత, పోలీసుల సేవలు త్యాగమే కాకుండా సమాజానికి రక్షణగా నిలుస్తాయి అన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్ కుటుంబ సభ్యులు, ఏమో రుక్మిణి బాయి పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

జడ్చర్ల, ఏప్రిల్ 23 : జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాన్ని ఈనెల 24వ తేదీన వేలం వేయనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ విప్లవరెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన ద్విచక్ర వాహనం హోండా ఆక్టీవా వాహనాన్ని వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొన డానికి ఆసక్తి కలిగిన వారు గురువారం రూ.5వేలు డిపాజిట్ చేసి తమయొక్క పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వేలంలో వాహనం దక్కని వారికి డిపాజిట్ డబ్బులు తిరిగి ఇస్తామని, వేలాన్ని గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గన్నీ బ్యాగుల కొరత తీర్చాలి

ధన్వాడ, ఏప్రిల్ 23 : వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత ఏర్పడిందని, గన్నీ బ్యాగులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత తీర్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. స్పందించిన కలెక్టర్ రెండు, మూడు రోజుల్లో గన్నీ బ్యాగులను సిగింల్ విండోకు పంపిస్తామని హామీ ఇచ్చారు. గన్నీ బ్యాగులు లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షంతో వడ్లు తడిసే ఆవకాశం ఉందని ప్రభుత్వం గన్నీ బ్యాగులు, లారీలను ఏర్పాటు చేస్తే వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలిస్తామని రైతులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరికల్, ఏప్రిల్ 23 : మండలంలోని పస్పుల గ్రామ స్టేజీ సమీపంలో బుధవారం రాత్రి ఆటో, బైక్ ఢీకొన్ని ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఏఎస్సై మజీద్ కథనం మేరకు పస్పుల వైపు నుంచి మరికల్ పస్పుల వస్తున్న బైక్‌ను జక్లేర్‌కు వేళ్తున్న ఆటో ఢీకొట్టడంతో మరికల్ మండల కేంద్రానికి చెందిన శివ(30) అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా కేంద్రానికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

భూగర్భ జలాలు పెంచాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 23: భూగర్భ జలాలు పెంచేందుకు వర్షపు నీటి సంరక్షణకు అవసరమైన చర్యలు, నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ విజయేందిర బోయిసూచించారు. నీటి వాడకం, నియంత్రణ, సంరక్షణపై జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 200 స్క్వేర్ మీటర్ ఆపై ఉన్న గృహాల్లో వర్షం నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, నిర్మాణాలు ఏర్పాటు చేశారా.? అనే అంశంపై సర్వే చేసి డేటా తయారు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణకు తీసుకున్న చర్యలపై అటవీశాఖ, ఇరిగేషన్, డీఆర్‌డీఏ, వ్యవసాయశాఖ, భూగర్భ జల శాఖలు నివేదిక సమర్పించాలన్నారు. భవిష్యత్తులో నీటి సంరక్షణ, భూగర్భజలాలు పెంచేందుకు తీసుకోవాల్సిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీల్లో తాగునీటి వనరులు, భూగర్భ జలాలు రీఛార్జికు తగిన నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందుకు అనుగుణంగా మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్‌డీఏ నర్సింహులు, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్, డీపీవో పార్థసారథి, నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వ్యవసాయశాఖ భూగర్భ జలాలే, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ


విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న అభిమన్యురెడ్డి

బాలానగర్, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ మండల నాయకుడు, దొండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు చింపోడు అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం బాలానగర్, రాజాపూల్ మండలాల్లో ఆయన పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై అభిమన్యురెడ్డి అభిమానులు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించి పెద్దాయపల్లి స్టేజీ వద్ద క్రేన్‌పై భారీ గజమాలతో అభిమన్యురెడ్డిని సన్మానించారు. తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 30 మంది పదో తరగతి విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం రాజాపూల్‌లో అభిమన్యురెడ్డి పుట్టిన రోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎ మ్మెఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వెంకటాచారి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరావు, నర్సింహులు, శ్రీశైలంయాదవ్, గణేశ్‌గౌడ్, మంజ్యానాయక్, హాతీరాం నాయక్, రాములు నాయక్ పాల్గొన్నారు.

భూభారతిపై అవగాహన

దామరగిద్ద, ఏప్రిల్ 23: భూభారతిలో మునుపటి కంటే సరళంగా మారిందని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం మండల కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇది వరకు 33 మాడ్యుల్ ఉండగా ఇప్పుడు 11 మాడ్యూల్ మార్చి చాలా సరళంగా మారిందని, త్వరలో భూదార్ కార్డులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా ఇంటర్‌మీడి యేట్‌లో రాష్ట్ర స్థాయి స్థానం సంపాదించిన చెన్నారం అక్షయను సన్మానం చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్, నాయకులు బాల్‌రెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గౌరవించాలి..

మరికల్/ధన్వాడ, ఏప్రిల్ 23: సమాజంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, తల్లిదండ్రి తర్వాతే గురువు దైవమని ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేట శక్తి పీఠం పురోహితులు శాంతనంద్ పురోహిత్ అన్నారు. బుధవారం ధన్వాడలో సాయి సరస్వతి పాఠశాల, మరికల్ మండలంలో వెంకటసాయి పాఠశాలలో విద్యార్థులచేత తల్లీదండ్రుల పాదపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థి

మాగనూరు ఏప్రిల్ 23: మండలంలోని నేరడగం శ్రీ సిద్ధలింగేశ్వర పాఠశాల విద్యార్థి నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం స్వాతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదోతరగతి చదువుతున్న గణేశ్ గురుకులలో ఆరోతరగతి ప్రవేశంకోసం జనవరి 18న నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలలో పాల్గొని మంచి మార్కులు సాధించి నవోదయ పాఠశాలకు ఎంపికైన గణేశ్‌ను హెచ్ఎం స్వాతి శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు, కుర్ని సుజాత, అంబదాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మక్తల్, ఏప్రిల్ 23: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని శిశు సంక్షేమ శాఖ డీడబ్ల్యూవో విజయ అన్నారు. బుధవారం ప్రాజెక్ట్ కార్యాలయంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో హాజరై ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాలను గుర్తించి నివారణ దిశగా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. తల్లి గర్భిణి అయినప్పటినుంచి శిశువుకు 24 నెలలు వచ్చే వరకు దాదాపు వెయ్యి రోజులు సరైన పౌషికాహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించేందుకు ఆరోగ్యకర జీవన శైలి లబ్ధిదారుల మాడ్యుల్స్‌లో సూచించబడ్డాయన్నారు. అంతకుముందు సిబ్బంది పోషణ్ పక్షంలో గర్భిణులకు నిర్వహించిన సీమంతంలో పాల్గొని వారికి ఆశీర్వదించారు. అలాగే చిన్నారులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సరోజినీ, సూపర్ వైజర్ మల్లీశ్వరి, మహేశ్వరి, అరుణ, పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

దేవరకద్ర, ఏప్రిల్ 23 : వేసవిలో మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా తగ్గిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. బుధవారం మండలంలోని చిన్నరాజ ముల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టి పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ రావుకు సూచించారు. పల్లెప్రకృతి వనంలో వర్షకాలం వరకు అన్ని రకాల మొక్కలు పెంచేందుకు కృషి చేయాలన్నారు.

విద్యార్థులకు సన్మానం

దేవరకద్ర, ఏప్రిల్ 23 : మండల కేంద్రలోని అంబేద్కర్ కాలనీకి చెందిన విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంతంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఘనంగా సన్మానించారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీ చెందిన విద్యార్థిని మమత మరికల్ గురుకుల కళాశాలల్లో ఇంటర్ బైపీసీలో 919 మార్కులు, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రియాంక ఎంపీసీలో 889 మార్కులు సాధించడంతో అదనపు కలెక్టర్ వారిని సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి శంకరచారి, ఎంఈవో బలరాం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, జగన్, ఎల్లప్ప ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

నారాయణపేట, ఏప్రిల్ 23 : నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల సరఫరా లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విత్తన డీలర్లు బాధ్యతగా మంచి విత్తనాలను సరఫరా చేయాలని, రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగించే నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు నమోదు చేస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలతో సంబంధం ఉన్న వారిపై నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న లక్ష్మీపతిగౌడ్

ఊట్కూర్, ఏప్రిల్ 23 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవా అధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మీపతిగౌడ్ అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పెద్దజట్రం, అవుసలోనిపల్లి గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి వివిధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రెండు రకాల సేవలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. రూ.3లక్షలలోపు ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీలు ఉచితంగా ఒక లాయర్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. అలాగే ప్రతి పౌరుడు ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ కౌన్సిల్ సభ్యుడు నాగేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నారాయణ, చైల్డ్ లైన్ సిబ్బంది శ్రావణ్‌కుమార్, తిరుపతయ్య, హాజమ్మ, సుకన్య, వర్ష, ఉమ, చెన్నప్ప, భీమమ్మ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన నందుకు సన్మానం

మక్తల్, ఏప్రిల్ 23 : దేశ సేవలో సేవలందించేందుకు అగ్నివీర్ ఫలితాలను విడుదల చేసిన సందర్భంలో మండలంలోని మంతన్ గౌడ్‌కు చెందిన కుమ్మరి రాములు కుమారుడు నందు అగ్నివీర్‌కు ఎంపిక కావడంతో నాయకులు వెంకటాచారి, కాచువార్ మాజీ ఎంపీటీసీ బలరాం రెడ్డి అభినందించారు. బుధవారం వారు మంతన్‌గౌడ్ వెళ్లి అగ్నివీర